నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
సోమవారం | డిసెంబర్ 23, 2024 | www.navatelangana.com

ఘనంగా పీవీరావు 19వ వర్ధంతి



నవతెలంగాణ-నేరడిగొండ

మండల కేంద్రంలో ఆదివారం ఉమ్మడి రాష్ట్ర మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ పీవీరావు 19వ వర్ధంతి, మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి గడ్డం వెంకట స్వామి(కాకా) 10వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మాల జాతికి వారు చేసిన సేవలు, త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మండల మాల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్మే నారాయణ స్వామి, మండల మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నక్క మహేందర్, ఉపాధ్యక్షుడు మద్దెల నారాయణ స్వామి, నాయకులు యాట అనిల్, పట్టేపు మహేందర్, ఆకుల గంగన్న, బందెల లస్మన్న, మద్దెల రాజలింగు, కోల రాజు, బద్దుల రాజు, శేఖర్, కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

వెండి బంగారు వర్తక సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-భైంసా



భైంసా వెండి, బంగారు వర్తక సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. దిలావార్‌పూర్ మండలంలోని కాల్వ శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆలయ సమీపంలో ఎన్నికలు నిర్వహించారు. సంఘ అధ్యక్ష పదవికి మైస గోపాల్, బెజ్జంకి రవి, మాటేగామ్ భోజన్నలు, ప్రధాన కార్యదర్శి స్థానానికి కోర్వ శ్రీకాంత్, రమేష్ పోటీ పడ్డారు. ఇందులో అధ్యక్షుడిగా మైస గోపాల్, ప్రధాన కార్యదర్శిగా కోర్వ శ్రీకాంత్ గెలుపొందారు. సంఘం నాయకులు కలికోట రాములు, ఎస్.భూమన్న, అల్లాడి ప్రకాష్, బద్రీ రవీంద్రమూర్తిలు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యర్శులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సంఘ సభ్యులు ఘనంగా సన్మానించి జ్ఞాపిక, ధ్రువీకరణ పత్రాన్ని అందించారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

- మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ పవర్ యశోద



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బాల్యవివాహాలను అరికట్టాలని మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ పవర్ యశోద అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్సీ సంక్షేమ బాలికల వసతిగృహంలో షూర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లల రక్షణ కోసం 1098, 100, మహిళల కోసం 181 హెల్ప్‌లైన్ నెంబర్లు, షీ-టీం సభ్యులు 24 గంటల పాటు పనిచేస్తున్నాయన్నారు. ఆడపిల్లల కోసం ప్రత్యేక రక్షణ చట్టాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువులు మధ్యలో మానివేయకుండా చదువును పూర్తి చేయాలన్నారు. పెళ్లికి తల్లితండ్రులు, బంధువులు ఎవరైనా బలవంతం చేస్తే 1098 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలన్నారు. సఖీ కేంద్రం కేస్ వర్కర్ నాగమణి మాట్లాడుతూ సఖీ ద్వారా కల్పిస్తున్న సేవలను తెలియజేశారు. షూర్ ఎన్‌జీఓ రూపొందించిన బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ వసతులు గృహాల అధికారులు గంగా దేవి, రోహిణీ, షూర్ ఎన్‌జీఓ జిల్లా కోఆర్డినేటర్ కె.వినోద్, ఫీల్డ్ సూపర్‌వైజర్ తోట సుమలత ఉన్నారు.

కంది రైతుకు నష్టపరిహారం అందించాలి



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండలంలోని కినర్‌పల్లి గ్రామానికి చెందిన తొంటి సునీల్ అనే రైతు కంది పంట అగ్నికి దగ్ధమైందని, ప్రభుత్వం ఆ రైతుకు నష్టపరిహారం అందించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. ఆదివారం తొంటి సునీల్ అనే రైతు కాలిపోయిన కంది పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కినార్‌పల్లి గ్రామానికి చెందిన తొంటి సునీల్ అనే రైతు తనకున్న 5 ఎకరాలలో కంది పంట కుప్పవేసిన పంటను రెండు మూడు రోజుల క్రితమే గుర్తుతెలియని వ్యక్తులు ఆ కుప్పకు అగ్ని అంటించడంతో పూర్తిగా దగ్ధమైందన్నారు. పంటను కోతాకోసి కుప్ప వేసిన పంట దిగుబడి 15 నుండి 20 క్వింటాళ్ల వరకు నష్టం జరిగిందని, దాదాపుగా ఈ పంట విలువ రూ.రెండు లక్షల వరకు ఉంటుందన్నారు. అగ్నిప్రమాదానికి గురైన పంటను రెవెన్యూ వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించి ఆ రైతుకి నష్టపరిహారం అందించే విదంగా కృషి చేయాలన్నారు. ఆయన వెంట రైతులు తుకారం, మురళి, సురేష్ ఉన్నారు.

ఆదిలాబాద్ ఆట నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్(ఆట) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవనంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షులుగా గెడం శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శిగా కుముర బాజీరావులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం పోరాడి తన జీవితాన్ని త్యాగం చేసిన కుమురం భీంను స్ఫూర్తిగా తీసుకొని సంఘ పటిష్టతకు కృషి చేస్తామన్నారు. ఆదివాసీ ఉపాధ్యాయుల హక్కులను కాపాడేందుకు నిరంతరం పోరాటం చేస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గంతో ఎన్నికల పరిశీలకులుగా హాజరైన రాష్ట్ర అధికార ప్రతినిధి కోరంగ సుంగు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కుముర శ్రీనివాస్, గెడం శ్రీరామ్, పిట్ల రాజేష్, సోయం పరుశురాం, కుమ్రం విలాస్, దివాకర్, అశోక్, శ్రీధర్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-నేరడిగొండ

మండల కేంద్రానికి చెందిన ఎస్.మమతకు మంజూరైన రూ.13,500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివారం మండల కేంద్రంలో అందజేశారు. ఇందులో శివారెడ్డి, ప్రీతంరెడ్డి, గులాబ్, సురేందర్, లక్ష్మణ్, భూషణ్ పాల్గొన్నారు.

సమ్మె ఎఫెక్ట్..!

- ఉమ్మడి జిల్లాలో స్తంభించిన చదువులు
- కేజీబీవీ, భవిత కేంద్రాలు, ఆశ్రమ బడుల్లో ఆటంకం
- పాఠాలు సాగక నష్టపోతున్న నిరుపేద విద్యార్థులు
- కొనసాగుతున్న సమగ్ర ఉద్యోగులు, సీఆర్‌టీల నిరసన

సమగ్ర శిక్షా ఉద్యోగులు, ఆశ్రమ బడుల సీఆర్‌టీలు చేపడుతున్న సమ్మెతో విద్యావ్యవస్థ స్తంభించిపోయింది. బడుల్లో చదువులు సాగక..మండల, జిల్లా విద్యాశాఖ కార్యాలయాల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. నిరుపేద విద్యార్థులు చదువుకునే కస్తూర్బాగాంధీ విద్యాలయాలతో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు విద్యనభ్యసిస్తున్న భవిత కేంద్రాల్లో బోధన పూర్తిగా నిలిచిపోగా.. గిరిజన విద్యార్థులు చదువుకుంటున్న ఆశ్రమ పాఠశాలల్లో పాఠాలకు అంతరాయం ఏర్పడింది. అనేక గిరిజన ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. ఉమ్మడి జిల్లాలో కలెక్టరేట్ల ఎదుట సమగ్ర ఉద్యోగులు, ఐటీడీఏ ఎదుట ఆశ్రమ పాఠశాలల్లో బోధించే కాంట్రాక్టు రెసిడెన్సియల్ టీచర్స్(సీఆర్‌టీ)లు ఒకే సారి సమ్మెకు దిగడంతో విద్యావ్యవస్థ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. వేర్వేరు డిమాండ్లతో చేపడుతున్న ఈ సమ్మెను ప్రభుత్వం దిగొచ్చి సమస్యలు పరిష్కరించే వరకు విరమించేదిలేదని స్పష్టం చేస్తున్నారు.



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలను పరిష్కరించాలని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు, ఆశ్రమ బడుల సీఆర్‌టీలు చేపడుతున్న సమ్మె కొనసాగుతోంది. వివిధ రూపాల్లో నిరసన చేపడుతూ రోజురోజుకు సమ్మెను మరింత ఉధృతం చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఆయా విభాగాల పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు 627మంది వరకు ఉండగా.. ఉమ్మడి జిల్లాలో వీరి సంఖ్య 2500వరకు ఉంటుంది. గత 20ఏండ్లుగా కస్తూర్బాగాంధీ విద్యాలయాలతో పాటు భవిత కేంద్రాల్లో బోధన చేయడంతో పాటు జిల్లా, మండల విద్యాశాఖ కార్యాలయాల్లో పనిచేస్తున్నారు. నిరుపేద విద్యార్థులకు చదువులకు చెబుతూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. సర్వీసు క్రమబద్ధీకరణతో పాటు పేస్కేల్ ఇవ్వాలని, జీవిత బీమా రూ.10లక్షలు, ఆరోగ్య బీమా రూ.10లక్షలు, పదవీ విరమణ పొందిన వారికి రూ.25లక్షలు అందించాలని, వివిధ డిమాండ్లలో గత పదిహేను రోజుల నుంచి సమ్మె చేపడుతున్నారు. గతంలోనూ అనేక సార్లు నిరసన చేపట్టిన సందర్భాలున్నాయి. అధికారంలోకి వస్తే హామీలు నెరవేరుస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తాజాగా సమగ్ర ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. అప్పటి వరకు సమ్మెను వీడేదిలేదని స్పష్టం చేస్తున్నారు. మరోపక్క ఆశ్రమ బడుల్లో పనిచేస్తున్న సీఆర్‌టీలు సైతం గత వారం రోజుల నుంచి ఐటీడీఏ ఎదుట సమ్మెకు దిగారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 1200మంది సీఆర్‌టీలు పనిచేస్తున్నారు. మినిమం టైం స్కేల్ వర్తింపజేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. సర్వీసు క్రమబద్ధీకరించడంతో పాటు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని, మహిళా సీఆర్‌టీలకు వేతనంతో కూడిన 180రోజులు ప్రసూతి సెలవులు వర్తింపజేయాలని, పిల్లల సంరక్షణ కోసం ఛైల్డ్‌కేర్ సెలవులు ఇవ్వాలని, 61ఏండ్లు నిండిన వారికి రూ.20లక్షల బెనిఫిట్స్ అందించాలని డిమాండ్ చేస్తున్నారు. గత వారం రోజుల నుంచి ఐటీడీఏ ఎదుట సమ్మె చేపట్టడంతో ఆశ్రమ బడుల్లో బోధనకు ఆటంకం ఏర్పడుతోంది.



నిలిచిన విద్యాబోధన..!

సమగ్ర ఉద్యోగుల సమ్మెతో కస్తూర్బాగాంధీ విద్యాలయాలు, భవిత కేంద్రాల్లో విద్యాబోధన పూర్తిగా నిలిచిపోయింది. వీటితో పాటు జిల్లా, మండల విద్యాశాఖ పరిధిలో చేయాల్సిన మధ్యాహ్న భోజన బిల్లులు, బియ్యం అలాట్‌మెంట్, యూ-డైస్, డ్రాపౌట్ విద్యార్థుల సర్వే వంటి కార్యకలాపాలు నిలిచిపోగా.. పదో తరగతి ప్రత్యేక తరగతులు కూడా సాగడం లేదు. దీంతో వార్షిక పరీక్షలు దగ్గరపడుతున్న తరుణంలో పాఠాలు సాగకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. మరోపక్క సీఆర్‌టీల సమ్మెతో గిరిజన ప్రాథమిక పాఠశాలలు అనేకం మూతపడగా.. విద్యార్థులు ఇంటికే పరిమితమయ్యారు. ఆశ్రమ పాఠశాలల్లో వివిధ సబ్జెక్టులు బోధకులు లేకపోవడంతో వాటిలో చదివే విద్యార్థులు నష్టపోవాల్సి వస్తోంది. సమగ్ర ఉద్యోగులతో పాటు సీఆర్‌టీలు చేపడుతున్న సమ్మెకు పలు ఉపాధ్యాయ, ప్రజాసంఘాలు మద్ధతు తెలుపుతున్నాయి. వీరి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోపక్క ప్రభుత్వం స్పందించే వరకు సమ్మెను వీడేదిలేదని ఆయా సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు.

నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సమాజంలో ప్రస్తుతం పెరుగుతున్న నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై రాజేశ్వర్ తెలిపారు. మండలంలోని అడ గ్రామంలో సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోతే టోల్ ఫ్రీ1930 నంబర్‌కి ఫిర్యాదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సీసీ కెమెరాలు ఏర్పాటు సహకరించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయ సహకారులు ఉంటాయన్నారు. వాహనదారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్న పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి లేదా 100కు ఫోన్ చేయాలని తెలిపారు. అనంతరం పోలీస్ కళాబృందం సభ్యులు పాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ కళా బృందం సభ్యులు రాంచందర్, రోహిత్, చంద్రశేఖర్, రజిత, సంఘవి పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈనెల 28, 29, 30 తేదీలలో నల్గొండ పట్టణంలో జరిగే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.కిష్టన్న, వీ.అశోక్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ మహాసభలకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. విద్యాసదస్సులో పాల్గొనేందుకు మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, ప్రముఖ విశ్లేషకులు ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కే.శ్రీనివాస్, జేఎన్‌యూ నాయకురాలు అయూషీ ఘోష్ పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కే.శ్రీనివాస్, కార్యదర్శులు శివన్న, గణేష్, మండలాల బాధ్యులు శంకర్, గంగాధర్, దిలీప్, శివన్న, అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజనులపై భౌతిక దాడులను అరికట్టాలి

- గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి



నవతెలంగాణ-జైపూర్

తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులపై జరుగుతున్న భౌతిక దాడులను ప్రభుత్వం అరికట్టాలని సేవాలాల్ సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబు, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సెంట్రల్ కమిటీ చైర్మన్ ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్ అన్నారు. సామాజిక న్యాయం, రాజ్యాధికారం లక్ష్యంతో కొనసాగుతన్న ప్రజారగ్ జోల్ యాత్రలో భాగంగా ఆదివారం చెన్నూర్ నుండి భీమారం మండల కేంద్రానికి చేరుకున్న నాయకులు తండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గిరిజన నాయకులు సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఎస్ఈ పంతుల నాయక్ మాజీ జెడ్పీటీసీ జర్పుల రాజ్‌కుమార్ నాయక్‌తో కలిసి మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా గిరిజనులపై భౌతిక దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి వాగ్దానం పగడ్బందీగా అమలు చేయాలని, గిరిజన చట్టాలను కూడా పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని, తండాల డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. బంజార మహానీయులు, ఆధ్యాత్మిక గురువుల జీవిత చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలని, రాజ్యాంగబద్దంగా గిరిజనులకు చెందాల్సిన హక్కులను అందజేయడంతో పాటు హథీరాం బావాజీ ఆస్తులను ప్రభుత్వం చొరవ తీసుకుని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8న భద్రాది కొత్తగూడెం జిల్లా నుండి ప్రారంభమైన ప్రజా రగ్ జోశ్ యాత్ర ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణానికి చేరుకున్నట్లు తెలిపారు. చెన్నూర్ నుండి భీమారం, భూర్గుపల్లి మీదుగా నెన్నల మండలం నార్వాయిపేట్‌కు చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమారం గ్రామానికి చెందిన న్యాయవాది ధరావత్ సుధాకర్ నాయక్, రాష్ట్ర వర్కింగ్‌ప్రసిడెంట్ రఘురాం రాథోడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేఖ్యా నాయక్, ప్రచార కార్యదర్శి బానోత్ దేవేందర్ నాయక్ సమావేశాన్ని ఉద్దేషించి మాట్లాడారు. కాగా చెన్నూర్ నుండి భీమారం మండల కేంద్రానికి చేరుకున్న ప్రజారగ్ జోల్ యాత్రకు స్థానిక గిరిజన నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రదాన రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు.

ఏకగ్రీవంగా మండల కమిటీ ఎన్నిక

ప్రజా రగ్ జోల్ యాత్రలో భాగంగా భీమారం మండల కమిటీ ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా భుక్యా మోతీలాల్, గౌరవ అధ్యక్షులుగా తేజావత్ హరిలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా తేజావత్ మహేన్ లాల్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా జరుప్ల దస్రు నాయక్, ఉపాధ్యక్షుడిగా తేజావత్ శంకర్ నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రాష్ట్ర అభివద్ధే ఎజెండాగా సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలు

- హాజరవుతున్న కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్



నవతెలంగాణ-మంచిర్యాల

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ఎజెండాగా సీపీఐ(ఎం) నాలుగో రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి తెలిపారు. ఆదివారం పట్టణంలోని చార్వాక హాల్‌లో రాష్ట్ర మహాసభలకు సంబందించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి దశాబ్దాల కాలం గడిచిన ప్రజలు సమస్యలు మాత్రం తీరడం లేదన్నారు. కొలువులు రాక నిరుద్యోగ యువత ఎదురుచూపులు చూస్తోందని, కూలీలు, అసంఘటితరంగ కార్మికుల బతుకులు దయానియంగా ఉన్నాయని, మంచిర్యాల జిల్లాలో ఉద్యోగ, కార్మిక, నిరుద్యోగ, స్కీం వర్కర్లు, అసంఘటితరంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) నిరంతరం పోరాడుతుందన్నారు. అదేవిధంగా ఆదివాసీ, గిరిజన పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, చెన్నూరులో ఇండ్లు లేని నిరుపేదలకు గుడిసెలు వేయించడం, ఆ గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను చాలా వేగవంతంగా అమలుచేస్తుందని, కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారరంలోకి వచ్చాక దళితులు, ఆదివాసీలు, మహిళలు మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. దేశ, రాష్ట్ర ఆర్థిక, రాజకీయ, సామాజిక సమస్యలను చర్చించి రాబోయే కాలంల నిర్వహించబోయే ఉద్యమాలు పోరాటాలకు ప్రణాళిక రూపొందించుకోవడానికి రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గోమాస ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, కె.ప్రేమ్‌కుమార్, నాయకులు దాసరి రాజేశ్వరి, అరిగేల మహేష్, దూర్కే మోహన్, పాయిరాల రాములు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని హస్నాపూర్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోఠీ - ఉమెన్స్ కళాశాలల పేరును వీరనారి ఐలమ్మ పేరుగా మార్చడం తెలంగాణ ప్రజలకు గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మదన్, జావిద్, విలేత్, కైలాస్, సాయికిరణ్, నాగనాథ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
ఆదిలాబాద్-నిర్మల్
సోమవారం | డిసెంబర్ 23, 2024 | www.navatelangana.com

రోడ్డుపై వంటావార్పుతో నిరసన



నవతెలంగాణ-నిర్మల్ టౌన్

ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా 13 రోజుల నుండి సమ్మె నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్డుపై వంటావార్పు నిర్వహించి నిరసన తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు భూసారపు గంగాధర్, క్రాంతి కుమార్, రవి, సోమేశ్వర్, ప్రియాంక, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా జింక మృతి

నవతెలంగాణ-తలమడుగు



మండలంలోని దేవాపూర్ ఎక్స్ రోడ్ నుండి దేవపూర్ గ్రామానికి వెళ్లే ఎడమ వైపున చుక్కల జింక అనుమానాస్పదంగా మృతిచెంది కనిపించింది. ఆదివారం అటుగా వెళ్తున్న మండలంలోని ఓ వ్యక్తి జింత మృతదేహాన్ని గమనించాడు. జింక ఏవైనా అడవి జంతువులు దాడి చేసి చంపాయా లేదా ఏదైనా వాహనం ఢీకొని వెళ్లి కొద్ది దూరంలో పడి మృతి చెందిందా..వేటగాళ్లు చంపారా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జింక కడుపు సగభాగాన్ని ఇతర జంతువులు తిని వేసినట్లు అనవాళ్లు కనిపిస్తున్నాయి. కొద్ది దూరంలోనే అటవీశాఖ చెక్ పోస్ట్ ఉన్న ఆ శాఖ అధికారులకు సిబ్బందికి జింక మృతి విషయం తెలియకపోవడం ఆ శాఖ పని తీరుకు అద్దం పడుతోందని చెప్పావచ్చు.

భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య



నవతెలంగాణ-లోకేశ్వరం

భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అర్లి గోడిసెర గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన దుంపల లక్ష్మణ్ (30)కి బాసర మండలం మైలాపూర్ గ్రామానికి చెందిన ప్రమీలతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం. కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరగగా భార్య ప్రమీల ఇద్దరు పిల్లలతో కలిసి 3 నెలల క్రితం పుట్టింటికి వెళ్ళింది. భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపానికి గురైన లక్ష్మణ్ ఉరేసుకున్నాడు. తల్లిదండ్రులు, చెల్లెలు పొలం పనులకు వెళ్లి వచ్చి వంట చేసి తిన్న తర్వాత లక్ష్మణ్ చెల్లెలు బండారి లక్ష్మీ తలుపులు నెట్టగ లోపల గడియ వేసుకోవడంతో ఎంత పిలిచినా తలుపులు తేయకపోవడంతో కిటికీ లోంచి చూసింది. ఇంటి ఇనుప దూలానికి ఉరేసుకుని కనిపించాడు. భార్య సంసారానికి రావడం లేదని మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని చెల్లెలు బండారి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అశోక్ తెలిపారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి స్వెటర్ల పంపిణీ



నవతెలంగాణ-తలమడుగు

దేవపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో హిందీ పండితుగా పనిచేసిన రామకృష్ణ గౌడ్ తన కూతురు అద్వైతీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం గ్రామపంచాయతీ సిబ్బందికి స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు అబ్దుల్లా మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఉదయం 5 గంటల నుండి గ్రామంలో పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నందున వారికి రామకృష్ణగౌడ్ తన కూతురి పుట్టినరోజు పురస్కరించుకొని స్వెటర్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సేవ కార్యక్రమాలు చేసిన వారే పేద ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో ఊరే గణేష్, రాజేశ్వర్, రాజు, గంగయ్య ముజాహిద్, గ్రామస్తులు, కార్మికులు పాల్గొన్నారు.

గణితంలో రాణించేలా పేరెంట్స్ సహకారం అందించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గణితంలో విద్యార్థులు రాణించేల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని కానీ విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సహకారం అందించాల్సి ఉంటుందని చాణక్య స్కూల్ డైరెక్టర్ మహ్మద్ అమీరోద్దిన్ అన్నారు. గణిత మేధావి రామనుజన్ శ్రీనివాస్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు అబాకస్ లెక్కలు, ఆకారాల రూపంలో చేసిన నత్యాలు ఆలరించారు. శ్రీనివాసన్ గణిత మేధావి అని, ఆయన చిన్నప్పటి నుంచే గణితంపై మక్కు పెంచుకున్నారని మహ్మద్ అమీరోద్దిన్ తెలిపారు. పాఠశాలకు వచ్చే విద్యార్థుల్లో ప్రతిభ ఉందని, దాన్ని వెలికి తీసేలా నిరాంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే తల్లిదండ్రులు తమకు సహకారం అందించడంతో పాటు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడాలు కూడా ఎంతో ముఖ్యమని ఆ దిశగా వారికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లవణ్య, వైస్ ప్రిన్సిపల్ సోశమశ్వర్ రావు, విద్య పాల్గొన్నారు.

కేజీబీవీలో యోగా తరగతులు



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని కేజీబీవీలో ఆదివారం కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగ తరగతులు నిర్వహించారు. యోగా శిక్షకులు మల్లేష్ యోగ తరగతి నిర్వహించి యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, సూర్య నమస్కారాలు విద్యార్థులతో చేయించారు. కార్యక్రమంలో డీపీఎం రవీందర్ రాథోడ్, పీఈటీ సరిత సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికలు అందజేత

నవతెలంగాణ-నేరడిగొండ



శ్రీశ్రీశ్రీ పరమహంస సచ్చిదానంద సద్గురు శ్రీశబరి మాతాజీ ఆశ్రమ వార్షికోత్సవానికి హాజరు కావాలని కోరుతూ ఆదివారం మండలంలోని కుమారి గ్రామస్తులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌కి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం భీంపూర్ మండలం బెల్సరి రాంపూర్ గ్రామస్తులు గ్రామంలో నిర్వహిస్తున్న జై భజరంగ్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇందులో భీంపూర్ మాజీ ఎంపీపీ సంతోష్, మాజీ సర్పంచ్ లింబాజి, ప్రీతం రెడ్డి, దేవేందర్ రెడ్డి, భూషణ్ ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్
- వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల్లో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని, 9 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏఎన్ఎంల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కలెక్టర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి స్పందించాలని ఏఎన్ఎంలకు 7 నెలల నుండి వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. 9 నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా అవుట్ సోర్సింగ్ ఏజెన్సీకి చెప్పిన పట్టించుకొని పరిస్థితులలో ఉన్నారన్నారు. ఏఎన్ఎంలు పాఠశాలల్లో వసతిగృహాల్లో స్థానికంగా ఉండి ఆదివాసీ గిరిజన విద్యార్థులకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారని, కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని అన్నారు. ఏఎన్ఎంలకు ఎలాంటి అత్యవసరమొచ్చిన ఒక రోజు కూడా సెలవు ఇవ్వకుండా, వేతనాల్లో కోతలు విధిస్తున్నారని కనీసం వీరికి ఉండడానికి వసతి సౌకర్యాలు కూడా లేవని పేర్కొన్నారు. పీఎఫ్ కటింగ్ చేస్తున్నామని చెపుతున్నారు కాని కటింగ్ విషయంలో పూర్తి సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని పీఎఫ్, ఈఎస్ఐ పెన్షన్ ఇన్సూరెన్సు సౌకర్యాలు కల్పించాలి, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని గుర్తింపు కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే హెచ్ఎం, వార్డెన్‌ల వేధింపులను అరికట్టాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఎన్ఎం సీఐటీయూ అనుబంధ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.కమల, ఆర్.అనిత కోశాధికారి శ్యామ్‌సుందర్, ఉపాధ్యక్షురాలు నర్మద, కామేశ్వరి, సహాయ కార్యదర్శులు జంగుబాయి, అశ్విని, అనిత, విజయ్ పాల్గొన్నారు.



సకాలంలో వరి నాట్లు వేసుకోవాలి

- ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-సారంగాపూర్

రైతులు సకాలంలో వరి నాట్లు వేసుకోవాలని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని స్వర్ణ ప్రాజెక్టు ఎడమకాలువ ద్వారా సాగునీరును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు త్వరితగతిన వరి నారు పోసుకొని సకాలంలో వరి నాట్లను వేసుకోని అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. స్వర్ణప్రాజెక్టు క్రింద ఉన్న సాగుభూములన్నింటికీ సాగు నీరందుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, రాజు, కర్పే విలాస్, రాంశంకర్ రెడ్డి, సాహెబ్ రావు, ముత్యం రెడ్డి, బడి పోతన్న, తిరుమల చారి, భోజన్న, చిన్నయ్య, గణపతి, ప్రాజెక్టు డీఈ అనిల్, నీటి పారుదల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ

- నినాదాలతో మారు మోగిన పురవీధులు
- అంబేద్కర్ చౌక్‌లో దిష్టి బొమ్మ దహనం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు, అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆత్మగౌరవ ఉమ్మడి ఉద్యమ కార్యాచరణ కమిటీ నాయకులు అగ్గిమల్ల గణేష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అమిత్ షా, మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ విలువలతో ఈ దేశం ఏర్పడిందని, అంబేద్కర్ నవమాలించేలా మాట్లాడిన అమీషా ఈ దేశ ప్రజలకు అంబేద్కర్‌కు క్షమాపణ చెప్పాలని ఆయన పాదాలు కడగాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ వల్లే ఈ దేశంలో ఎన్ని కోట్లాదిమంది అన్నగారిన జీవితాలలో విముక్తి జరిగిందని అంబేద్కర్ వల్లే ఈ దేశంలో ప్రజాస్వామ్యం బతికి ఉందని పేర్కొన్నారు. ఈ దేశంలో చాయ్ వాలా కూడా ప్రధానమంత్రి అయిందంటే అంబేద్కర్ భిక్ష మాత్రమేనని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్‌ను వ్యతిరేకించేవారు ఈ దేశంలో ఉండనవసరం లేదని పేర్కొన్నారు. ఈ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని, లేదా కేంద్ర ప్రభుత్వమే ఆయనను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశలవారీగా ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. పెద్ద సంఖ్యలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్‌చౌక్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళలర్పించారు. అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కాగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల బందోబస్తు నడుమ నిరసన ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో నాయకులు గోడం గణేష్, నజీర్ అహ్మద్, సాజిదొద్దిన్, మౌలానా అస్లాం, షేక్ శిరాజ్, ఖలీల్ అహ్మద్, దాండుగే సందీప్, నిమ్మల ప్రశాంత్, ఈర్ల దయాకర్, రత్నపురం రమేష్, అర్బత్ ఖాన్, సంతోష్, నాక్షిన్, వెంకీ మనోజ్, సామల ప్రశాంత్, పరమేష్, అనిల్ ఉన్నారు.



తలమడుగు : పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్, రాజ్యాంగం పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ దళిత సంఘం నాయకులు ఆదివారం మండలంలోని సుంకిడిలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు క్రాంతి కుమార్, నేతుల గంగన్న మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారే అమిత్ షా కేంద్ర మంత్రిగా పనిచేస్తున్నారని అన్నారు. కేంద్ర మంత్రిగా ఉండి చట్టాలపై అవగాహన లేకపోవడం, రాజ్యాంగాన్ని గౌరవించకపోవడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో బూత దేవన్న, మగ్గిడి ప్రకాష్, గజానన్, బీసీ నాయకుడు వెంకన్న యాదవ్, రమేష్, ఆనంద్, నారాయణ, పోచ్చన్న, రాకేష్, చంటి, రావుల నర్సింగ్, ముత్యాల రవి, నడిపి లింగన్న, ఆశన్న, నర్సింలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ-నిర్మల్ టౌన్

రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మహేందర్ అన్నారు. ఆదివారం కేజీబీవీ ఉద్యోగులకు మద్దతుగా నిర్మల్ పట్టణంలోని సోఫీ నగర్ కేజీబీవీ పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. 13 రోజులుగా కేజీబీవీ ఉద్యోగులు నిరసన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి స్పందించడం లేదంటూ మండిపడ్డారు. కేజీబీవీల్లో విద్యాబోధన జరగక విద్యార్థులు చాలా నష్టపోతున్నారని, పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ కూడా వచ్చిన ఈ తరుణంలో ముఖ్యమంత్రి మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు పవార్ కిరణ్, నాయకులు అద్విత్, గజానంద్ పాల్గొన్నారు.

సంఘ భవన నిర్మాణానికి చర్యలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న సంఘ భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుగు గంగాధర్ అన్నారు. ఆదివారం సంఘ భవనంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం నిర్వహించారు. సంఘ అభివృద్ధితో పాటు భవన నిర్మాణం, సభ్యత్వం తదితర అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. 20 ఏండ్ల క్రితం సంఘ భవన అదనపు పనులు ప్రారంభమయ్యాయని అవి ఇప్పటికే అలానే ఉన్నాయని గంగాధర్ అన్నారు. వాటిని పూర్తి చేసేల కార్యాచరణతో పాటు సభ్యత్వ నమోదు, కిరాయిలకు సంబంధించి అగ్రిమెంట్ ముగిసిన నేపథ్యంలో వాటిని రెన్యువల్ చేయడం లాంటిపై సుదీర్ఘంగా చర్చించి పలు తీర్మాణాలు చేశామని తెలిపారు. సంఘ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇందిరా, ఉపాధ్యక్షుడు ప్రమోద్, లక్ష్మీ, కళ్యాణి, సురేష్, సాయికుమార్, బాలరాజు, అయ్యూబ్ ఖాన్, రాజేందర్, కిషోర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నిర్మల్ టౌన్

నిర్మల్ పట్టణంలో విద్యుత్తు లైన్స్ మరమ్మత్తుల కారణంగా సోమవారం ఉదయం 9గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డీఈ నాగరాజు ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఆశ్రా, విజయనగర్ కాలనీ ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

రక్తదానం చేసిన యువకుడు



నవతెలంగాణ-భైంసా

అయ్యప్ప మాలలో ఉండి, ఉపవాస దీక్ష చేపడుతున్న ఆపద సమయంలో మానవత్వాన్ని చాటుకుని రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు ఇలేగాం గ్రామానికి చెందిన రాకేష్. భాగ్యశ్రీ అనే పేషెంట్‌కు ఎర్ర రక్త కణాలు అవసరం కాగా ఏ పాజిటివ్ రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా రక్తదాతను పలువురు అభినందించారు. ఇప్పటికే ఐదు సార్లు రక్తదానం చేయడం జరిగిందని, పలువురికి ఆదర్శంగా నిలవడం అభినందనీయమని బ్లడ్ డోనర్స్ గ్రూప్ టీమ్ సభ్యులు సురేష్ అన్నారు.

నియామకాలు చేపట్టాలి



నవతెలంగాణ-ఉట్నూర్

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క నాయకత్వంలో ఎమ్మెల్యేలు వెడ్మ భోజ్జు పటేల్, కోరం కనకయ్య, కడాడి నారాయణ, పాయం వెంకటేశ్వర్లు, ఆదివాసీ ప్రొఫెసర్లు చిదం కిషోర్, డాక్టర్ అనురాధ, జి.వెంకట రమణ, డాక్టర్ పద్మజ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. జీఓ నం.3ని సుప్రీం కోర్టు కొట్టివేయడంతో ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాలు జరగడంలేదని, జీఓ 3కి బదులుగా విద్యా హక్కు చట్టం కింద భాషా ప్రాతిపదికన ఐటీడీఏ ద్వారా నియామకాలు చేపట్టాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. నియామకాలు జరిపితే గోండు, కోలాం, మన్నెవార్, నాయకపోడ్, కోయ తదితర ఆదివాసీ తెగలకు న్యాయం జరుగుతుందని, ఆయా తెగల విద్యార్థులకు గుణాత్మక విద్య అందుతుందని సీఎంకు విన్నవించారు. అంతే కాకుండా హైదరాబాద్‌లో ఆదివాసుల కోసం ప్రత్యేకంగా ఐఎఎస్ అకాడమీ ఏర్పాటు చేయాలని, యువకులకు నాలుగు, యువతులకు నాలుగు హాస్టళ్లు ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు ఆదివాసులందరికి అందేలా ఐటీడీఏలకు ప్రత్యేక కోటా మంజూరు చేయాలని కోరారు. సీఎం సానుకూలంగా స్పందిస్తూ అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించినట్టు బృందం పేర్కొంది.

కేశఖండన మహోత్సవానికి హాజరైన ఆడె గజేందర్

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని కుమారి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ లక్ష్మణ్ గౌడ్ కుమారుని కేశఖండన మహోత్సవానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్, ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేష్, ఇచ్చోడ బ్లాక్ ప్రెసిడెంట్ మహమూద్ ఖాన్, నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తూరి లక్ష్మణ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, ఇచ్చోడ మండల అధ్యక్షులు నారాయణ రెడి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కపిల్ దేవ్, బోథ్ మాజీ ఎంపీటీసీ కురుమే మహేందర్, సీనియర్ నాయకులు మహమ్మద్, పాల శంకర్, రామకృష్ణ, రాజా గౌడ్, నారాయణ గౌడ్, రమేశ్ యాదవ్, శివకాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
సోమవారం | డిసెంబర్ 23, 2024 | www.navatelangana.com

కాగజ్‌నగర్ ఎంఈఓకు రాష్ట్ర కమిటీలో చోటు

నవతెలంగాణ-కాగజ్‌నగర్



తెలంగాణ రాష్ట్ర గజిటెడ్ హెడ్మాస్టర్ల అసోషియేషన్ రాష్ట్ర కార్యవర్గంలో కాగజ్‌నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్‌కు చోటు దక్కింది. అసోషియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ప్రభాకర్‌ను నియమిస్తున్నట్టు అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్‌లు ప్రకటించారు. ఈ మేరకు ఆయనను జిల్లా హెడ్మాస్టర్ల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ లతీఫ్, ప్రధాన కార్యదర్శి రాథోడ్ సుభాష్ అభినందించారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో చోటు కల్పించినందుకు ఎంఈఓ రాష్ట్ర బాద్యులకు ధన్యవాదలు తెలిపారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ-కౌటాల



పోలీసులు మీకోసంలో భాగంగా మండలంలోని కనికి, హెట్టి, తాటిపెల్లి గ్రామాలలోని పేదలకు సమర్ధన్ ఆర్గనైజేషన్ సహకారంతో 300 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ ముత్యం రమేష్ మాట్లాడుతూ ఇటీవల చలి తీవ్రత ఎక్కువగా పెరగడంతో సమర్ధన్ ఆర్గనైజేషన్ వారిని అడగగ వారు రెండు రోజుల సమయం తీసుకొని ఆదివారం పంపిణీ చేస్తామని మాకు సమాచారం ఇవ్వడం చాలా సంతోషకర విషయమన్నారు. ఇలాంటి సహాయ సహకారాలు ఇకముందు మరింత ఎక్కువ మందికి అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై మధుకర్, ఆర్గనైజేషన్ సభ్యులు రాంకుమార్, ఆర్వీ ప్రసాద్, దామోదర్ ఉన్నారు.

విద్య వైజ్ఞానిక మహాసభలు జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 28, 29, 30 తేదీలలో నల్గొండలో నిర్వహించే 8వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి హేమంత్ షిండే అన్నారు. జిల్లా కేంద్రంలో నాయకులతో కలిసి విద్య వైజ్ఞానిక మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలపై సభలో చర్చించడం జరుగుతుందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన 317జీఓ సమస్యల పరిష్కారానికి తీర్మాణాలు చేయనున్నట్టు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై, ఉద్యోగుల పెండింగ్ డీఏ, పీఆర్సీలు వెంటనే ప్రకటించాలని తీర్మాణాలు చేయనున్నామని, జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి తంగడిపల్లి రమేష్, జిల్లా నాయకులు నవీన్ కుమార్, రవి కుమార్, జాదవ్ సుభాష్, సంతోష్, సమ్మయ్య, మండల నాయకులు చొక్కారావ్, నగేష్, అజయ్, రవి, దేవాజీ, కేశవ్ పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-బెజ్జూర్

మండలం అందుగుల గూడ గ్రామానికి చెందిన బీఈడీ విద్యార్థి వెంకటలక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబాన్ని సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదివారం ప్రమర్శించారు. విద్యార్థి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రూ.20,000, ఒక క్వింటాల్ బియ్యం అందజేశారు. ఆయన వెంట మాజీ మండల కోఆప్షన్ సభ్యులు భశరత్ ఖాన్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కౌటాలలో..

కౌటాల : ఇటీవల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి మువ్వ అంకమ్మరావ్ కుమారుడు తన పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ నిమిత్తం ఆసిఫాబాద్‌కి వెళ్తున్న క్రమంలో తెల్లవారు జామున తన ద్విచక్ర వాహనంతో కాగజ్‌నగర్ దాటిన తర్వాత పొగ మంచు కారణంగా కల్వర్ట్‌ను ఢీ కొట్టగా తన తొడ ఎముక పూర్తిగా విరిగి పోయి హైదరాబాద్‌లో చికిత్స చేసుకొని ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదివారం మువ్వ సందీప్‌ను పరమార్శించారు. ఆయనతో పాటు ఆయన సతీమణి రమాదేవి, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య ఉన్నారు.

కబడ్డీ జట్టుకు టీ షర్టుల పంపిణీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన కబడ్డీ జట్టుకు అనిలన్న యువ సైన్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం ఆవరణలో కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షుడు గుండా శ్యామ్ టీ షర్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను వెలికి తీసేందుకు గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సీఎం కప్ 2024 పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన కబడ్డీ క్రీడాకారులు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. జీవితంలో ఉత్తమ క్రమశిక్షణకు ఆటలు ప్రధానమని, గ్రామస్థాయి నుండి ఒలంపిక్స్ స్థాయి వరకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పీఈటీ రాజేష్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంటి కాలిపై నిలబడి ఉద్యోగుల నిరసన

- శిబిరంలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ సర్వీస్ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న నిరసన దీక్ష 13వ రోజులో భాగంగా ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు శృతిక మాట్లాడుతూ తమ సమ్మె 13వ రోజుకు చేరిన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సమ్మె ప్రభావంతో రాష్ట్రం అంతా విద్యా వ్యవస్థ రిపోర్టు, కేజీబీవీ అర్బన్, రెసిడెన్షియల్ పాఠశాలలో కొన్ని రోజులుగా విద్యార్థులు బోధన అందటం లేదని, ఎమ్మార్సీలో ఏంఐఎస్‌లు, సీసీఓలు మెసెంజర్లు సమ్మెలో పాల్గొనడంతో రాష్ట్రం అంతటా ఎమ్మార్సీలు, సీఆర్సీలు మూతబడి ఉన్నాయన్నారు.

గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

నిరసన దీక్ష శిబిరంలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శి తుకారం, సంఘం జిల్లా కోశాధికారి నగేష్, మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్, దుర్గం సందీప్, అన్నపూర్ణ చైతన్య, కేజీబీవీ ప్రత్యేకాధికారి కవిత, ఎంఐఎస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, రాజేష్, రాజకుమార్, సీసీఓ అధ్యక్షుడు అనూప్, సీఆర్పీ ప్రధాన కార్యదర్శి రాజేష్, వెంకటేష్, పీజీసీఆర్టీలు అన్నపూర్ణ, స్వప్న, పీటీఐ అధ్యక్షుడు సత్యనారాయణ, రమేష్, ప్రకాష్, తిరుపతి, దేవేందర్, మహేష్, శివరాం, ప్రసన్న, స్వప్న, విజయ, బాబు, తిరుపతి, సుభాష్, సతీష్ పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలం కేటాయించాలి

- రిటైర్డ్ ఆర్మీ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు కె శివకుమార్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

రిటైర్డ్ ఆర్మీ కార్మికుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని రిటైర్డ్ ఆర్మీ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు కె శివకుమార్ డిమాండ్ చేశారు. ప్రతీ మూడు నెలలకోసారి నిర్వహించే మాజీ సైనికుల సమావేశాన్ని ఆదివారం మండలంలోని ఈజ్‌గాం బెంగాళీ క్యాంప్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకునేందుకు కూడా తమకు స్థలం లేదని, తమకు స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేదని ఆరోపించారు. జిల్లాలో ప్రభుత్వ స్థలాలు అక్రమణకు గురవుతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. తాము నాలుగేళ్లుగా స్థలం కోసం కలెక్టర్ చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన చెందారు. తమకు స్థలం కేటాయించి కమ్యూనిటీ హాలు నిర్మించి ఇస్తే అందులో యువతకు



ఉచితంగా ఆర్మీ, నేవీ శిక్షణతో పాటు పోలీసు రిక్రూట్‌మెంట్ శిక్షణ కూడా ఇచ్చేందుకు తాము సిద్దంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-బెజ్జూర్

మండల కేంద్రంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. వృద్దులకు దివ్యాంగులకు రగ్గులు పంపిణి చేశారు. అనంతరం కేక్ కట్ చేసే స్వీట్లు అందించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్, కాంగ్రెస్ నాయకులు



సామల రాజన్న, రంగు సురేష్ గౌడ్, మిరియాల పెంటయ్య, శైలేష్, రమేష్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ జన్మదిన వేడుకలను కాగజ్‌నగర్‌లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహంలో నాయకులు అమ్మ శ్రీకాంత్ యాదవ్, ఎల్కటూరి నరేష్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆయురారోగ్యా7లతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడు, సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామని శాసనమండలిలో ప్రకటించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ చిత్రపటంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు ఆదివారం కాగజ్‌నగర్‌లోని రాజీవ్ చౌక్‌లో పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ కళాకారుల కమిటీ పిలుపు మేరకు స్థానిక నిరుద్యోగ కళాకారులు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా నిరుద్యోగ కళాకారులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. తమకు ఉద్యోగ కల్పనలో ప్రాధాన్యత ఇస్తామని చెప్పడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం కళాకారులను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్య ఇస్తామని ప్రకటించడం సంతోషకరమైన విషయమన్నారు. దీనికి కృషి చేసిన కళాకారులు



అనువోజు వెంకన్న, చక్రాల రఘన్న, దరువు అంజన్న, నకరకంటి కిరణ్, నెన్నెల కిషోర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు ప్రియాంక, మేడి కార్తీక్, డొంగ్రి సంతోష్, గుర్రం కృష్ణ, రాంటెంకి ప్రభాకర్, దుర్గం సమ్మయ్య, జోడి వినోద్, ప్రమోద్ పాల్గొన్నారు.

మెరుగైన విద్యనందించాలి

- ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా



నవతెలంగాణ-తిర్యాణి

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటీడీఏ పీఓ ఖుష్బూగుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. శనివారం తిర్యాణి మండలంలోని (బాలికలు) ఆశ్రమ పాఠశాల, సుంగపూర్ ఆశ్రమ పాఠాశాల, గిన్నెదారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై తదితరాలపై ఆరాతీశారు. ఉపాధ్యాయుల అటెండెన్స్, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారం, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు, పాలు, రాగి మాల్ట్ అందించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన చేయాలని, నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని నాలుగు గొర్రెల మృతి

- వాహనదారుడికి తీవ్ర గ్రామాలు





నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని టోల్ ప్లాజా సమీపంలో బైక్ ఢీకొని నాలుగు గొర్రెలు మృతి చెందగా వాహనదారుడు విక్రమ్ తీవ్రంగా పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం సాయంత్రం విక్రమ్ బైక్‌పై ఆసిఫాబాద్ వెళ్తున్న క్రమంలో టోల్ ప్లాజా సమీపంలో రోడ్డు దాటుతున్న గొర్రెల మందను వేగంగా వచ్చి బైక్‌తో ఢీకొనడంతో నాలుగు గొర్రెలు మృతి చెందగా పక్క ఉన్న డీవైడర్ విక్రమ్ ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ సమాచారం అందించి ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరిక్షించి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల రెఫెర్ చేశారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

పీడీఎస్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని రాజురాలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాజుర గ్రామంలో అక్రమంగా బియ్యం నిల్వ ఉంచారని సమాచారం మేరకు దాడులు చేశారు. గ్రామంలోని బోయిరే వినోద్ ఇంట్లో 9 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. పీడీఎస్ బియ్యంను పట్టుకొని ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి అతనిపై కేసు నమోదు చేసినట్టు సీఐ రాణాప్రతాప్ తెలిపారు. ఇతరుల దగ్గర తక్కువ రేటుకు కొని మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నారని, పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడిలో ఎస్సై రాజేశ్వర్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ వెంకటేష్, పీసీ మధు, రమేష్, సంజీవ్, దేవేందర్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి చక్రస్నానం

నవతెలంగాణ-కాగజ్‌నగర్



కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం అయ్యప్ప భక్తులు స్వామి విగ్రహానికి చక్రస్నానం చేయించారు. ప్రతీ ఏటా శబరిమల అయ్యప్ప ఆలయ సన్నిధానంలో ఉన్న స్వామికి పంబలో చక్రస్నానం చేయించడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెల్సిందే. అదే రోజు కాగజ్‌నగర్‌లో కూడా అయ్యప్ప భక్తులు స్వామి విగ్రహానికి స్థానిక పెద్దవాగులో చక్రస్నానం చేయించారు. ముందుగా అయ్యప్ప ఆలయం నుండి స్వామిని పల్లకిలో ఊరేగించారు. అనంతరం పెద్దవాగులో చక్రస్నానం ఆచరించారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణంలోని అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
సోమవారం | డిసెంబర్ 23, 2024 | www.navatelangana.com

ప్లాస్టిక్ కవర్లతో పర్యావరణానికి హాని

నవతెలంగాణ-జన్నారం



ప్లాస్టిక్ కవర్ల వినియోగంతో పర్యావరణానికి హాని జరుగుతుందని మండలంలోని పైడిపల్లి అటవీ బీట్ ఆఫీసర్ తన్వీర్ అన్నారు. అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం ఆయన పైడిపల్లి గ్రామ ప్రధాన రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్లను, చెత్తను తన సిబ్బంది సహాయంతో తొలగించారు. అటవీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అగ్ని ప్రమాదాలు జరగవన్నారు. అటవీ ప్రాంతంలో ప్రధాన రహదారికి ఇరువైపులా కవర్లు ఇతర ప్లాస్టిక్ వస్తువులను పడవేయకూడదని సూచించారు.

తిమ్మాపూర్‌లో పురుగు మందు తిని ఆవు మృతి

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గంధం లచ్చన్న అనే రైతుకు చెందిన ఓ ఆవు ఆదివారం మృతి చెందింది. రెండు ఆవులు ఉదయం గుర్తుతెలియని పురుగు మందు తిని అస్వస్థతకు గురికాగా ఒకటి మృతి చెందింది. మరోటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. ఆవు మృతి చెందడంతో లచ్చన్న కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రభుత్వం స్పందించి తనకు నష్టపరిహారం అందజేయాలని బాధితుడు కోరాడు. మృతి చెందిన ఆవు విలువ దాదాపు రూ.40 వేల వరకు ఉంటుందని బాధిత రైతు లచ్చన్న తెలిపారు.

గణితం.. ఆలోచన శక్తిని పెంపొందిస్తుంది

నవతెలంగాణ-బోధన్

గణితం ఆలోచన శక్తిని పెంపొందిస్తుందని బోధన్ ఎంఈఓ నాగయ్య అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని విజయసాయి హైస్కూల్‌లో నిర్వహించిన శ్రీరామానుజన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గణిత దినోత్సవంలో పాల్గొని ఆయన మాట్లాడారు. గణితం వలన సృజనాత్మక శక్తి పెరుగుతుందని, కావున ప్రతి విద్యార్థి గణితంలో రాణించాలని సూచించారు. అనంతరం గణితం క్విజ్ పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. గణిత బోధకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, మేనేజర్ ఐఆర్ చక్రవర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి అధ్యక్షులు రామకృష్ణ, సభ్యులు కేవీ సత్యనారాయణ, శ్రీనివాస రాజులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని పోచారం గ్రామానికి చెందిన టేకులపల్లి శ్రీనివాసరెడ్డి ఇటీవలే గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు ఆదివారం గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్రరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

మల్లాపూర్‌లో బొరడి పోచమ్మ పండుగ

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలంలోని నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఆదివారం ఆ గ్రామ ప్రజలు బొరడి పోచమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఇంటింటా బోనాలు నైవేద్యాలు సమర్పించారు. ప్రతి కుటుంబీకులు నైవేద్యాలు సమర్పణ అనంతరం ఆలయ సమీపంలో భోజనాలు చేశారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని వాడి గ్రామానికి చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య తెలిపారు. పార్టీలో చేరిన వారిలో పచ్చింటి చందర్, గడ్డం అశోక్, గడ్డం కిష్టయ్య, కోడె హనుమంతు, కోడే సాయిలు, చిన్ని సాయిలు, బాలలింగం గోపాల్, బల్లింగం రాఘవులు, గడ్డం నర్సింలుతో పాటు 50 మంది చేరినట్లు వారు పేర్కొన్నారు.

కొత్త హంగులతో గ్రంథాలయం

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం కొత్త హంగులతో కళకళలాడుతోందని నిరుద్యోగ యువతీ యువకులు తెలిపారు. గత దశాబ్ద కాలం నుంచి మరమ్మతులు చేపట్ట లేదని, రెండు నెలల క్రితం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టి రెండు పర్యాయాలు పర్యవేక్షణ చేసి కలరు ఎలక్ట్రిషన్ ఫ్యాన్లు నీటి సౌకర్యం లేకపోవడంతో మరమ్మతులు చేపట్టారని దీంతో తమ తోటి పాఠకుల సంఖ్య మరింత పెరిగిందని తెలిపారు.

బూత్ కమిటీల నూతన కార్యవర్గం నియామకం

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని 33వ బూత్ గుర్జల్ గ్రామంలో నూతన బూత్ కమిటీ ఏర్పాటు చేసినట్టు బూత్ అధ్యక్షునిగా అయ్యాలా గోవర్ధన్‌ను ఎన్నుకున్నట్టు బిజెపి మండలాధ్యక్షుడు మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈకే ప్రభాకర్, సీనియర్ నాయకులు మాణిక్ రావు, శ్యామ్, గోవర్ధన్, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని 14వ బూత్ తిప్పారం గ్రామంలో నూతన బూత్ కమిటీ ఏర్పాటు చేసినట్టు వివరించారు. బూత్ అధ్యక్షునిగా సోలంకి రాజేశ్వరరావును ఎన్నుకున్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఎక్కపల్లి తండా మాజీ ఎంపీటీసీ మున్యా నాయక్ కుమార్తె వివాహ వేడుకకు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి కుమార్తె నిశ్చితార్థంలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్, సమన్వయ కమిటీ మండలాధ్యక్షులు ఎల్లమయ్య, జిల్లా దిశ కమిటీ సభ్యులు రాజప్ప, మాజీ సర్పంచ్ సక్రు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ నాయక్, డైరెక్టర్లు పులిసింగ్, గోపాల్, భాస్కర్‌గౌడ్ తదితరులున్నారు.

కుప్రియాల్‌లో నూతన బూత్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని కుప్రియాల్ గ్రామంలో నూతన బూత్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నట్లు బిజెపి మండలాధ్యక్షులు కుంట రామిరెడ్డి తెలిపారు. గ్రామ కార్యకర్తల ఏకాభిప్రాయం నిర్ణయంతో బూత్ 95 అధ్యక్షుడు శ్రీఅఖిల్‌రెడ్డి, 96 ఎర్రవాటి సంతోష్, 97 ఆకిటి భూపాల్ రెడ్డిని ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చక్రధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గరుడ రవీందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కాటిపల్లి భాస్కర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యవర్గసభ్యులు ప్రేమ్‌రెడ్డి, జిల్లాల రమేష్‌రెడ్డి, బిజెపి పూర్వ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

24, 25 తేదీల్లో నిరసన కార్యక్రమాలు

నవతెలంగాణ-కామారెడ్డి

ఈ నెల 24, 25వ తేదీలలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ ఆదేశాల మేరకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర ముఖ్య ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ ఆదేశానుసారం 24, 25 తేదీలలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు దేవరాజ్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, లక్క పతిని గంగాధర్, తేజపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కోల్పోతున్న దర్జీలు

- పండగల సీజన్‌లో పస్తులు
- రాజ్యమేలుతున్న రెడీమేడ్ ఫ్యాషన్స్



నవతెలంగాణ-జన్నారం

పండగలకు, సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయం భారత దేశం.. దేశంలో ఏ ప్రాంతమైన సరే పండుగ రోజుల్లో నూతన వస్త్రాలు ధరించడం ఒక సంప్రదాయం. నూతన వస్త్రాలు ధరించాలంటే పండుగకు నెల రోజుల ముందు నుంచే బట్టలు కుట్టే దర్జీలు చాలా బిజీగా ఉండేవారు. ఒకప్పుడు పండగ సమయాల్లో పల్లెల్లో, పట్టణాల్లో ఎక్కడ చూసిన టైలర్లదే హవా ఉండేది. పండగలకు ప్రత్యేక డిజైన్లతో దుస్తులు కుట్టి అంద రినీ అందంగా కనబడేట్లు చేసేవారు. దర్జీ(మేరులు) దగ్గరకు వెళ్లి బట్టలు ఇస్తే వినియోగదారుని శరీరాకృతిని బట్టి కొలతలు తీసుకొని కుట్టడం వలన అందంగా కనబడేవారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితులు ఎక్కడ కనపడటం లేదు. అందరికి పండగకు నూతన వస్త్రాలను అందించే వారు ఇప్పుడు కట్టు కోవడానికి బట్ట లేక పొట్ట కూటి కోసం కూలీ పని చేస్తూ దర్శనమిస్తున్నారు. ఆధునీకత, పెరిగిన సాంకేతికత, రెడి మేడ్ దుస్తుల హంగామాలతో దర్జీలు ఆర్థికంగా చితికిపోయారు. గల్లీకో రెడిమేడ్ బట్టల షాపులు వెలియడంతో గిరాకీలు రాక పూట గడవడం కూడ కష్టంగా మారింది.



రాజ్యమేలుతున్న ఫ్యాషన్ ప్రపంచం

ఫ్యాషన్ ప్రపంచం రాజ్యం ఏలుతున్న నేటి సమాజంలో ప్రజలు దర్జీ దగ్గరకు వెళ్ళి బట్టలు కుట్టించుకొనే సమయం లేకపోవడంతో బ్రాండెడ్ దుస్తులకు అలవాటు పడి రెడీమేడ్ వైపు మల్లుతున్నారు. రెడీమెడ్ దుస్తుల్లో కంపెనీ కుట్టిన వస్త్రాలు మానవ శరీరాకృతి అనుసరించి కొలతలు లేకపోయిన, నాసి రకం వస్త్రాలతో డ్రెస్సులు ఉన్న కూడ ప్రజలు వాటి వైపే మొగ్గు చూపుతున్నారు. నిత్యం ఒక ఫ్యాషన్‌తో రెడీమేడ్ వస్త్రాలు మార్కెట్లోకి రావడం, అవి సమాజంలో ట్రెండ్‌గా మారడంతో ఫ్యాషన్‌కు అలవాటు పడిన యువత దర్జీల వైపు తొంగి చూడటం కూడ లేదు. సినిమాలు, నాగరికత, పాశ్చాత్య సంస్కృతిపై ఇష్టంతో క్షణాల్లో వస్త్రాలు తెచ్చుకోవాలనే ఆలోచనలతో కుట్టు మిషన్లు ఉన్నాయనే విషయాన్ని కూడ మరిచిపోతున్నారు. అంతేకాకుండా దీనికి తోడు కుట్టు యంత్రాలపై పని చేసే వారు తగ్గిపోవడంతో ఫ్యాషన్ ప్రపంచం వేగంగా ముందుకు వెలుతోంది.

మండలంలో 218పైగా కుటుంబాలు

జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీలో దాదాపు 218 పైగా మేరు దర్జీ కుటుంబాలు ఉన్నాయి. ఈ కుటుంబాలు కేవలం బట్టలు కుట్టి మాత్రమే తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ప్రభుత్వాల నుంచి ఎలాంటి సహాయాలు అందక సరైన పని లేక ఆ కుటుంబాలు జీవనోపాధి కరువై ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు.

అనాగరిక వస్త్రాలు వాడుతున్నారు

రామయ్య



ప్రస్తుతం యువకులు ఫ్యాషన్ అని చెప్తూ అనాగరిక వస్త్రా లను దరిస్తున్నారు. ఫ్యాషన్ ప్రపంచం వలన అనేక కుల వృత్తులు కాలగర్భంలో కలిసిపోతున్నాయి. షాపింగ్ మాల్స్ కార్పోరేట్ వ్యవస్థ బలపడుతున్నాయి కానీ, మేరుల బ్రతుకులు అగమ్య గోచరంగా తయారయ్యాయి. ప్రభుత్వం ఆదుకొని వడ్డీ లేని రుణాలు అందించాలి.

నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి

వెంకటేష్, ఎవర్ గ్రీన్ టైలర్ జన్నారం.



దర్జీలకు నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ అనంతరం స్వయం ఉపాధి పొందేందుకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి. బ్యాంకుల ద్వారా రుణాలు అందించి దర్జీల బ్రతుకులలో వెలుగు నింపాలని కోరుతున్నాం. ప్రస్తుత రెడీమేడ్ ప్రపంచంలో దర్జీల బ్రతుకులు అగమ్య గోచరంగా తయారయ్యాయి. ప్రభుత్వాలు స్పందించి ఆదుకోవాలి.

చిరస్మరణీయుడు కాకా వెంకటస్వామి



నవతెలంగాణ-తాండూర్

మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి 10వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బెల్లంపల్లి ఏఎంసి చౌరస్తా ఏరియాలో కాక విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. వెంకటస్వామి కార్మిక పేదల నాయకుడిగా జాతీయస్థాయిలో పేరుగాంచారని తెలిపారు. ప్రభుత్వం కాకా వెంకటస్వామి జయంతి, వర్ధంతినిప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, మెంబర్ చిలుముల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లీ జయరాం, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు సన్నీ బాబు, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, కౌన్సిలర్లు బొడ్డు నారాయణ, గెల్లీ రాజలింగు, గుజ్జ రవి పాల్గొన్నారు.

నస్పూర్ : సింగరేణితో వెంకటస్వామి అనుబంధం మరువురానిదని శ్రీరాంపూర్ ఏరియా జీఎం సూర్యనారాయణ అన్నారు. ఆదివారం డీజీఎం పర్సనల్ అరవిందరావు ఆధ్వర్యంలో తెలంగాణ తొలితరం ఉద్యమ నేత వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి చిత్రపటానికి జీఎం పూలమాలవేసి నివాళ్లు ర్పించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ 1929 అక్టోబర్ 5న హైదరాబాద్ జన్మించారని, 2014 డిసెంబర్ 22 రోజున పరమపదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, ఫారెస్ట్ అధికారి చంద్రమణి, సెక్యూరిటీ అధికారి జక్క రెడ్డి, సీనియర్ పీఓ పి కాంతారావు పాల్గొన్నారు.

జైపూర్ : భీమారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కాక వెంకటస్వామి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కాక వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూనేని సుధాకర్, కొక్కుల నరేష్, యాదవ సంఘం యూత్ అధ్యక్షుడు పుట్ట రాజేందర్, కోట రమేష్, ఆవిడపు మహేష్, విలాస్, కిన్నెర రాములు, మహిళా నాయకురాలు పల్ల శ్రీలత, మనుబోతుల స్వరూప పాల్గొన్నారు. అదేవిదంగా జైపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైపూర మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మన్, శీలం వెంకటేశం, మాజీ సర్పంచ్ పండుగ రాజన్న, గట్టయ్య, రాజపాపిరెడ్డి పాల్గొన్నారు.



పోలీస్ సబ్ డివిజన్ క్రికెట్ పోటీల్లో తాండూర్ పాంథర్స్ విజయం

నవతెలంగాణ-తాండూర్



బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ క్రీడా మైదానంలో ఆదివారం బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. బెల్లంపల్లి ఏసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో నాలుగు సర్కిల్ పోలీస్ జట్లు పాల్గొన్నాయి. మందమర్రి వారియర్స్, బెల్లంపల్లి టౌన్ హంటర్స్, తాండూరు పాంథర్స్, బెల్లంపల్లి రూరల్ లెజెండ్స్ జట్లు పోటాపోటీగా తలపడ్డాయి. బెల్లంపల్లి రూరల్ లెజెండ్స్ జట్టు, తాండూరు పాంథర్స్ జట్లు ఫైనల్‌లో తలపడగా తాండూరు పాంథర్స్ జట్టు విజేతగా నిలిచింది. ఈ పోటీలలో గెలుపొందిన ఇరుజట్లకు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతిరోజు పోలీసులు విధి నిర్వహణలో భాగంగా ఎంతో శ్రమకోర్చి విధులు నిర్వహిస్తుంటారని తెలిపారు. విది నిర్వాహనలో అలసిపోయిన పోలీసులకు క్రీడా పోటీల ద్వారా మానసికోల్లాసానికి దోహదపడతాయాన్నరు. క్రీడా మైదానంలో నాలుగు జట్ల క్రీడాకారులు, పోలీసు అధికారులు, సిబ్బంది క్రికెట్ పోటీల ద్వారా ఆటవిడుపు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్, తాండూర్ సీఐ కుమార్ స్వామి, మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, బెల్లంపల్లి సీఐ దేవయ్య సబ్ డివిజన్ ఎస్ఐలు పోలీస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి చేయూత



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చెరుకుల పద్మ భూమేష్‌ల కూతురు అయిన రక్షిత వివాహానికి ఆదివారం దండేపల్లి అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు చెన్నవేని భానుప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్తులుసేకరించిన విరాళాలతో పెండ్లి చేస్తున్నారని తెలిసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల ద్వారా సేకరించిన విశాన్ని అందజేశామని తెలిపారు. అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవ కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్య సలహాదారుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అల్లంల కుమారస్వామి యాదవ్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ సిందం చంద్రయ్య, సుమన్, సభ్యులు అరిగెల సుధాకర్, ఎర్రం తిరుపతి పాల్గొన్నారు. అదేవిదంగా మాజీ సర్పంచ్ జాడి గంగాధర్ 50 కిలోల బియ్యం, దేవ రాజశేఖర్ రూ.5016, జనతా యూత్ సభ్యులు జాడి వెంకటయ్య రూ.4000, జునుగూరి వెంకటేష్, మల్లయ్య, జాడి సుధాకర్ రూ.2500, ఉపాధ్యాయులు సాగర్, శ్రీనివాస్, వెంకటేష్ రూ.3000, మున్నూర్ కాపు సంఘం ఆధ్వర్యంలో రూ.7200 ఆర్థిక సాయం అందజేశారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి



నవతెలంగాణ-తాండూర్

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలని ఎంపీఓ అనిల్ తెలిపారు. శుక్రవారం తాండూరు గ్రామపంచాయతీలో నిర్వహించే ఇండ్ల సర్వేను పర్యవేక్షించారు. ప్రజా పాలన దరఖాస్తుల ఆధారంగా ఇండ్ల సర్వే జరగాలని తెలిపారు. ఇంటి స్థితిగతులను తెలియజేసే విధంగా సంబంధించిన యాప్‌లో ఫోటోలను అప్లోడ్ చేయాలని సూచించారు. వ్యవసాయ పనులు జరుగుతున్న తరుణంలో యజమానులు ఇంటి వద్ద ఉన్న సమయంలో పంచాయతీ కార్యదర్శులు సర్వే పనులు నిర్వహించాలని తెలిపారు. సర్వే చేసే దరఖాస్తుదారులకు ఒకరోజు ముందే సమాచారాన్ని అందించి మరుసటి రోజు సర్వే కోసం వెళ్లాలని తెలిపారు. ఆయనతో పంచాయతీ కార్యదర్శి దివాకర్ ఉన్నారు.

కాసిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా చెట్టి శ్రీధర్



నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా చెట్టి శ్రీధర్ ఎన్నికయ్యారు. ఆదివారం కాసిపేట ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెట్టి శ్రీధర్(నమస్తే తెలంగాణ), గౌరవ అధ్యక్షులుగా టంగుటూరి రవిరాజ్(మన తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా కంటం తిరుపతి(ఆంధ్రజ్యోతి), ముఖ్య సలహాదారులుగా సయ్యద్ నజీర్ హుస్సేన్(సిటీ కేబుల్, ప్రజా జ్యోతి), కోశాధికారిగా లడ్డూరి రమేష్ కుమార్(నవ తెలంగాణ), కార్యవర్గ సభ్యులుగా గంధం దినేష్(ఈనాడు), మోతీరాం(ఉదయం) తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా కాసిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన చెట్టి శ్రీధర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, హక్కుల కోసం పోరాడుతానని తెలిపారు.

ఆనతి కాలంలో రామాలయ నిర్మాణం పూర్తి

నవతెలంగాణ-జైపూర్



ఇందారం గ్రామ పంచాయతీ దొరగారిపల్లిలో రామాలయ నిర్మాణం ఆనతి కాలంలోనే పూర్తి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహ్మద్ ఫయాజోద్దీన్ అన్నారు. గ్రామస్థులతో కలిసి ఆదివారం రామాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఆయన కులమతాలకు అతీతంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. స్వంత ఖర్చులతో పాటు దాతల సహాయ సహకారాలతో శ్రీరామ నవమికి ఆలయ నిర్మాణం పూర్తి చేయాలన్న సంకల్పంతో భూమి పూజ చేశారు. ఈ నెల 26న గర్భగుడి నిర్మాణ పనులు హిందు సాంప్రదాయం ప్రకారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి సుమారుగా రూ. 30 లక్షలు అవసరం కాగా దాతలు సహకారం అందిచాలన్నారు. ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన రాజా వెంకట ముత్యం రావు వారసుడు ఆనంద్ క్రిష్ణ సుమారుగా 400 గజాల స్థలం సమకూర్చినట్లు తెలిపారు.